***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,
తేది : 24 మే, 2018.

## తమిళనాడులో పోలీసు కాల్పులకు వామపక్షాల ఖండన

తమిళనాడులో తూత్తుకుడిలో కాలుష్య కారక వేదాంత స్టెరిలైట్ ఫ్యాక్టరీ విస్తరణ పనులను వ్యతిరేకిస్తున్న ప్రజలపై పోలీసులు కాల్పులు జరపడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. గత రెండు రోజులుగా నిరసన తెలియజేస్తున్న ప్రజలపై కాల్పులు జరిపించి 13 మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసింది. మొదటి రోజు కాల్పుల్లో 11 మంది చనిపోయిన తర్వాత కూడా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకుండా ప్రజలపై పోలీసులను ఉసిగొల్పి రెండోరోజూ కాల్పులు జరపడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

పర్యావరణ నిబంధనలకు, అనుమతులకు విరుద్ధంగా తమ ఇష్టానుసారం వేదాంత స్టెరిలైట్ కంపెనీ పరిశ్రమను నిర్మించింది. ఆ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల ప్రాంతంలో నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. తమ బాధలను పాలకులకు అనేక పర్యాయాలు విన్నవించుకున్నా ప్రయోజనం కలుగలేదు. వేదాంత కంపెనీ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టారు. గత్యంతరం లేని స్థితిలో ప్రజలు ఆందోళన పట్టారు. ప్రజలతో చర్చించి వారి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం కంపెనీకి కొమ్ము కాస్తూ కాల్పులకు పాల్పడడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. పైగా కాల్పుల్లో ప్రజలు చనిపోవాలి అంటూ పోలీసు అధికారులు వ్యాఖ్యలు చేసినట్లు వీడియో సోషల్‌మీడియాలో వెలుగు చూసింది. అంటే ఈ కాల్పులు ఉద్దేశ్యపూర్వకంగానే జరిగాయని రూఢీ అవుతున్నది.

తక్షణం వేదాంత కంపెనీని మూసివేయాలని, పోలీసు కాల్పుల్లో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, ప్రజలపై కాల్పులు జరిపిన అధికారులను కఠినంగా శిక్షించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

**(పెనుమల్లి మధు)** సిపిఐ(యం)
**(కె.రామకృష్ణ)** సిపిఐ
**(వై.సాంబశివరావు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(గుర్రం విజయకుమార్)** సిపిఐ(యంఎల్)
**(యం.వెంకటరెడ్డి)** యంసిపిఐ(యు)
**(బి.బంగార్‌రావ్)** సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ
**(బి.ఎస్. అమర్‌నాథ్)** యస్‌యుసిఐ(సి)
**(పి.వి.సుందరరామరాజు)** ఫార్వర్డ్‌బ్లాక్
**(జానకి రాములు)** రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ